"ఏం పటేల? ఎద్దు బేరవయిందా?"

"ఏడ బేర మయిద్దిరా! ఇప్పుడు గొడ్లను గొనేటంత ఐసతుందా? మొన్న మొన్న డ్దాకా అరకదున్నే నడిగారెద్దు అరొందలు బెడ్తే వచ్చేడ్ది. గిప్పుడొస్తుందా? గదే ఎయ్యి రూపాలై గూసునె. నానుంటి బిక్క రైతులు ఎవునం యిగేం జేస్తరు? బువ్వేం దింటరు. . .?"

యేసోబు ఏమీ మాట్లాడలేదు. దగ్గరికొచ్చిన రాజిరెడ్డి ముఖంలోకి చూశాడు. చేతి కందిన పంటనంతా, ఎవడో పరాయివాడొచ్చి, దౌర్జన్యంగా కండ్ల ముందే దోచుకుపోతున్నట్లూ, ఏమీ చేయలేక, చేసే వీల్లేక అచేతనంగా ఉండిపోయినట్లుగా ఉంది ముఖం.

# చెదపడ్తున్న జీవితాలు



పుప్పాల కృష్ణమూర్తి

